శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వేదగిరిపై విద్యాలక్ష్మి అలంకారం



**నెల్లూరురూరల్, అక్టోబరు3 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో సోమవారం ఆదిలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చరణల నడుమ శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ప్రతినిత్యం ఆదిలక్ష్మీదేవి సర్వాలంకారశోభితంగా వివిద అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని, భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి ధైర్యలక్ష్మి అలంకారం చేస్తారు.

## దుర్గాదేవిగా కొలువుదీరిన శ్రీరాజరాజేశ్వరి



**నెల్లూరు అక్టోబర్ 03 ప్రభాతవార్త-హరనాధపురం** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం దర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి పర్వదినం సందర్బంగా ఉదయం సంపుటీకరణ చండీ హోమం, అభిషేకాలు నిర్వహించిన అర్చకస్వాములు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలందుకున్న రాజరాజేశ్వరి అలాగే అష్టాదశ శక్తిపీఠాల నుండి తెప్పించిన సామగ్రితో కుంకుమార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇక అష్టాదశ పీఠాలలో కొలువయిన అమ్మవారి అలరంకారాలలో భాగంగా వైష్టవీదేవి, మంగళగౌరి దేవి అలంకారాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దంపతులతోపాటు చైర్మన్ రత్నం జయరాం, ఈవో గిరికృష్ణ, ఆలయ ఆహ్వాన కమిటి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**మహిళా భక్తులకు మాంగల ్యగౌరి సారె పంపిణీ** దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించారు. ఆలయంలో భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆయన సతీమణి పలవురు మహిళలకు మాంగల్యగౌరి దేవి సారెను అందించి ఆశీర్వచనాలు చేశారు.

## దుర్గాదేవి అలంకారంలో శ్రీకన్యకా పరమేశ్వరి



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని స్టౌన్‌హౌస్ పేటలో భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఎనిమిదవ రోజు సోమవారం దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరిగాయి. సాయంత్రం అమ్మవారికి ప్రసాదాలు నైవేద్యంగా సమరి ్పంచి వివిధ రకాల పుష్పాలతో, నిమ్మకాయలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనబాగ్యం కల్పించారు. ఆలయ గౌరావాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ దగ్గరుండి భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పాలకమండలి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు భక్తులకు తీర్ధప్రసాద వినియోగాలను అందించారు.

## దుర్గా అలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 3 ప్రభాతవార్త** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దరి ్శంచుకొని పరవశించారు. అలంకారానికి ఉభయకర్తలుగా కామినేని రాజేశ్వరరావు, వెంకటశేషమ్మ హైదరాబాద్ వారు వ్యవహారించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా అంకాళ పరమేశ్వరీ



రాపూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త దసరా శరన్నతరాత్రి ఉత్సవాలలో భాగంగా వేపినాపి గ్రామదేవత అయిన పోతుకొండ అంకాళ పరమేశ్వ రీ దేవి దుర్గాదేవిగా గా సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. పెద ్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గాదేవి అలంకారంలో ఉన్న అంకళా పరమేశ్వరీ దేవిని దర్శించుకొని ప్రజలు పరవశించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఘన స్వాగతం



**వెంకటాచలం అక్టోబర్ 3 ప్రభాతవార్త** లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా జిల్లా పర్యటన సందర్బంగా సోమవారం జిల్లాకు చేరుకున్నారు. డీల్లి నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం వెంకటాచలంలో అక్షర విద్యాలయానికి చేరుకున్నారు. అప్పటి స్పీకర్ రాక కోసం వేచి ఉన్న ఎంపీలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయరావు, జేసి కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, స్వర్ణభారత్ ట్రస్టీ దీపావెంకట్ ముప్పవరపుఫౌండేషన్ చెర్మన్ హర్షవర్ధన్, ట్రస్ట్ చెర్మన్ కామినేని శ్రీనివాసురావు, పుష్ప గుచ్చాలతో, ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు.



## కామాక్షితాయి సేవలో సివిల్ జడ్జిలు



**బుచ్చి అక్టోబర్ 3 ప్రభాతవార్త** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా సీనియర్ సివిల్ జడ్జి కె.పి.బాలాజి ,ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కె సాయిరామ్ శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించారు. వారి గోత్రనామాలతోపూజలు చేసి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రంతో వారిని సత్కరించారు. ఈకార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గోన్నారు.

# వెంకయ్యనాయుడు వ్యక్తిత్వమే ఆదర్శనీయం





**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 3 ప్రభాతవార్త** వెంకయ్యనాయుడు వ్యక్తిత్వం..మాతృభూమి పట్ల ఆయనకున్న అంకితభావం..అన్నింటినీ మించి పేద, అణగారిన వర్గాలకు సేవచేయాలన్న వారి అలుపెరుగని ఉత్సాహం ఆదర్శనీయమైనవని లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడి ఆత్మీయ అభినందనసభకు స్పీకర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేసినా వెంకయ్య నాయుడు తమదైన విలక్షణమార్గంలో ప్రజలకు దగ్గరగానే వున్నారన్నారు. తాను ఆయన మార్గదర్శకత్వం, సలహాలు, సూచనలను స్వాగతిస్తానని వెంకయ్యనాయుడు ఆలోచనల నుండి స్ఫూర్తిని పొందుతూనేవున్నానన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా బాద్యతలు స్వీకరించిన సమయంలో ఆయన అందించిన సలహాలు-సూచనలు మరువలేనివన్న ఓమ్‌బిర్లా తర్వాత కాలంలో అవి తనకెంతో ఉపయోపడ్డాయన్నారు. ముప్పవరపు వెంకయ్యానాయుడు దశాబ్దాలుగా వేలాదిమంది పార్టీ కార్యకర్తల జీవితాలను ప్రభావితం చేశారన్న ఆయన వారిని రాజకీయాలలో ఉన్నతమైన విలువలు కలిగివుండే నిజమైన వ్యక్తులుగా తీర్చిదిద్దారన్నారు. వెంకయ్యానాయుడు దిశానిర్దేశంతో కొనసాగుతున్న స్వర్ణభారతిట్రస్ట్ ఎంతో ప్రత్యేకమైనదిగా పేర్కొన్న లోక్‌సభ స్పీకర్ ఉచిత శిక్షణ-ఉచిత భోజనవసతితో సాగే ట్రస్ట్ కార్యకలాపాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ట్రస్ట్ నిబద్ధత వెనుక వెంకయ్యనాయుడి దార్శనికత, అంకితభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయన్నారు. ట్రస్ట్‌లో నేడు ప్రారంభించిన డ్రోన్ పైలెట్‌శిక్షణా కార్యక్రమాన్ని ఒక ఉదాహరణగా తీసుకుంటే అది రైతులకేకాకుండా అన్ని రంగాలలో యువత ఉపాధి పొందేందుకు ఎంతో సహాయపడు తుందన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా వ్యవసాయ రంగంలో ఎరువులు, పురుగుమందుల పరిమాణాన్ని చక్కగా వినియోగించుకోవచ్చన్న ఓమ్‌బిర్లా ఇటువంటి సాంకేతిక వినియోగం వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు. ఉద్పాతకత పెరుగుతుందని..రైతులు ఆర్థికంగా మరింతగా బలపడేందుకు సహాయపడుతుందన్నారు. తద్వారా అన్నదాతలు ఆత్మనిర్భరమార్గంలో పయనిస్తారన్న ఆయన ఈ విధంగా అనేకమైన కీలకమైన రంగాలలో సాధికారతకు పెద్దపీట వేస్తూ స్వర్ణ భారతిట్రస్ట్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.

**ప్రజల గురించి ఆలోచించినందునే ఉన్నతస్థాయి** : వెంకయ్యనాయిుడు సన్మానగ్రహీత..మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించడం..వారి సంక్షేమాన్ని పట్టించుకోవడమే తనను ఉన్నతస్థానానికి చేర్చిందన్నారు. నా ఇన్నేళ్ల అనుభవం నుండి సూచన ఒక్కటేన్న ఆయన ఇతర పార్టీల వారు మన ప్రత్యర్థులేకానీ..శత్రువులు కాదని అందరూ భావించాలన్నారు. నెల్లూరు ఆత్మీయ అభినందనోత్సవంలో భాగంగా మిత్రులు ఏర్పాటుచేసిన ర్యాలీకి ప్రజల నుండి లభించిన స్పందన మరువలేనిదన్న వెంకయ్యనాయుడు నన్ను గుండెల్లో పెట్టుకున్న వారి అభిమానం నిరుపమానమైందన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర మిత్రులు నిర్వహించిన ఈఆత్మీయ అబి ్నంద నోత్సవంలో చిరకాలమి త్రులు..శ్రేయో భిలా షులు, ఆత్మీయులు, పురప్రముఖులను కలవడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. పార్టీలకతీతంగా జిల్లా ప్రజలు చూపిన ఆదారాబిమానాలు..అందించిన సహకారం..తోడ్పాటు వల్లే తాను ఈ రోజు ఉన్నతమైన స్థానంలో నిలిచానన్నారు. ఈ సందర్బంగా వెంకయ్యనాయుడుకు ఆత్మీయ సత్కారం నిర్వ హించారు. కాగా ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి (నెల్లూరు), మాగుంట శ్రీని వాసులరెడ్డి (ఒంగోలు), ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణచక్రవర్తి, వాకాటి నారాయణరెడ్డి, నెల్లూరు నగర మేయర్ స్రవంతి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరురూరల్), రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (కావలి), కిలివేటి సంజీవయ్య (సూళ్ళూరుపేట), మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ధ్వారకానాథ్, ఏపి స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఏపి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ మేరుగ మురళి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దొంతు శారద, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పొనకా దేవసేన జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు కమీషనర్ హరిత, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో చోరీ ముఠా అరెస్ట్



**వెంకటాచలం అక్టోబర్ 3 ప్రభాతవార్త** చేడు వేసనాలకు బానిస దేవాలయాలో చోరికి పాల్పడుతున్న ముఠాను వెంకటాచలం పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం వెంకటాచలం పోలీసు స్టేషన్ రూరల్ డిఎస్పీ హరినాద్‌రెడ్డి విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి చోరికి కారణాలను వివరించారు. నెల్లూరులోని కోత్తూరు గ్రామంలో ట్రైలర్స్ కాలనీకి చెందిన షేక్ షాబీద్ (20) కోటమిట్టకు చెందిన షేక్ షహీద్, ఇద్దరు రాత్రి వెళ్ళలో దేవాలయాలలో తాళాలు పగలకోట్టి హుండీలో ఉన్న నగదును దోచుకోని వెళ్లీవారు. దీంతో వెంకటాచలం పోలీసులు పిబ్రవరి 2022లో రావూరు మండలంలోని గోను నరసాయపాళెంలో గ్రామంలో మాతమ్మ గుడిలో సంక్రాంతిపల్లి గ్రామంలో రామాలయంలో హుండి చోరి, గత నెల సెప్టెంబర్ 4వ తేదిన వెంకటాచలం మండలంలోని అనికేపల్లి గ్రామంలో అంకాల పరమేశ్వరి, అమ్మవారి గుడిలో హుండి చోరి, సెప్టెంబర్ 26న వెంకటాచంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో హుండి చోరి చేశారు. వారి వద్ద నుంచి మూడు గ్రాములు బంగారం ఏడు వేలు నగదు స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనట్లు డిఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ అదేశాలు మేరకు ఆడిషనల్ ఎస్పీ చౌడేశ్వరి, పర్యవేక్షణలో సిఐ గంగాదర్ ఎస్‌ఐ అయప్ప చోరి ముఠాను అరెస్ట్ చేసినందుకు ప్రత్యేక అబీనందనలు తెలిపారు.

## అష్టాదశభుజదుర్గాదేవిగా శ్రీలలితాంబికాదేవి



**రాపూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త** దేవి నవరాత్రులలో బాగంగా 8 వరోజు అయిన సోమవారం భగవతీ కరుణామయి శ్రీ విజయేశ్వ రదేవి ఆశ్రమంలో శ్రీలలితాంబాకాదేవి అష్టాదశ భుజ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం భగవతీ కరుణామయి విజ యేశ్వరదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అమ్మవారికి కుంకుమా ర్చన లలితా సహస్రనామ పారాయణం చేశారు. సాయింత్రం పులివాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పి రేవతమ్మ, పి విజయ్‌భరత్, పి విజయ్‌గోకుల్, పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

# మునగ సాగు పెంపకంపై దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబర్3 ప్రభాతవార్త** : పొదుపు గ్రూపు మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు మునగ సాగు పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డ్వామా పీడీ డి. వెంకట్రావు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పొదుపు మహిళలు ముందుకు వచ్చి ఈ మునగ సాగు పెంపకంపై చొరవ చూపితే ఒక్కొక్కరికీ 30 వేలు చొప్పున వారికి అందజేయడం జరుగుతుందన్నారు. వారు మునగ నర్సరీని ఏర్పాటు చేసి 5 వేల మొక్కలను ఆ గ్రామంలో ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మునగ నర్సరీకి అవసరమైన నిధులు కూడా డ్వామా ద్వారా అందజేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2023-24 ఆరికథ సంవత్సరానికి సంబంధించి ఈ పథకం కింద పనులు చేపట్టేందుకు గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో ఈ పథకం కింద అవసరమైన పనులు గుర్తించి యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి, డ్వామా ఏపీవో సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

# సమాజ శ్రేయస్సుకోసం పని చేయాలి



**వెంకటాచలం లక్టోబర్ 3 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కోంత భాగం సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు సూచించారు. వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాలు కార్యక్రములో వెంకయ్యనాయడు పాల్గోన్నారు. వెంకయ్యనాయడు మాట్లడుతూ జీవితంలో అన్నీ మనం ఊహించినట్లు జరగవని తెలిపారు. ముఖ్యంగా అదికారానికి మనం దగ్గక వెల్లీ కోలది దూరమౌతుందని, దూరంగా జరిగే కోలది దగ్గర అవుతుందన్నారు. జీవితంలో ఏది ఆశించకుండా పనిచేసుకుంటు ముందుకు సాగడం వల్ల ప్రశాంతంగాఅనుకున్నది చేయగలిగాగని ప్రజలకు చేసిన సేవా అదికారంగా మారి, మరింత సేవ చేసే అవకాశాము ఇచ్చిందన్నారు. సేవకు తావులేని జీవితం, రుచి లేని బోజనం లాంటిదన్న, వెంకయ్యనాయడు ,,ప్రతి ఒక్కరు జీవితంలో సేవను ఒక్క భాగంగా చేసుకోవాలని ఆకాంక్షీంచారు. అవినీతి లాంటి సామజీక జాడ్యాలపై విజయ దశమి పోరాట స్పూర్తిని రగిలించాలని ఆకాంక్షీంచారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌లోని బ్రిడ్జి స్కూల్‌ను వెంకయ్యనాయడు మనుమరాలు సుష్మ, కిషన్, దంపతులు, దత్తత తీసుకోని 25 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. గంగాదార్ శాస్త్రీ తెలుగు భాష గొప్పదనం గురించి, విజయ దశమి గురించి తెలుగుభాషలో చక్కగా వివరించారు. పదోవ తరగతిలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. లోక్ సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, స్వర్ణభారత్ ట్రస్ట్ చెర్మన్ కామినేని శ్రీనివాసరావు, స్వర్ణభారత్ ట్రస్టీ దీపావెంకట్, ముప్పవరపు ఫౌండేషన్ చెర్మన్ హర్షవర్ధన్, ప్రముఖ గాయకులు గంగాధర్ శాస్త్రీ తదితరులు పాల్గోన్నారు.

## మహానుభావులకు ఘన నివాళి



**నెల్లూరుటౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** బాపూజీ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీసీ వెల్ఫేర్ జేఏసి జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగకిషోర్ అధ్యక్షతన నెల్లూరు మినీ బైపాస్ నందు గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మహానుభావులకు ఘన నివాళి అర్పించారు.గుంటూరు నందు బీపీ మండల్ విగ్రహాన్ని పునర్మించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## విధ్వంసకర పాలనలో జగన్ నంబరు వన్



**ఉలవపాడు, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం పాతికేళ్ల వెనక్కి వెళ్లిపోయిందని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఉలవపాడులో శనివారం నిరసన దీక్ష చేపట్టారు. మండల టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని ఆదాయంలోకి తీసుకువచ్చి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి చంద్రబాబు ఏపీని నెంబరు వన్‌గా మారిస్తే, జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలన వల్ల రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడంలో జగన్ నెంబరు వన్ అని, అలాంటి కుట్రలో భాగంగానే హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరును తొలగించి వైఎస్సార్ పేరు పెట్టారని నాగేశ్వరరావు ఆరోపించారు. ప్రస్తుతం వైసీపీలో ఉన్న మంత్రులలో చాలా మంది టీడీపీ నుంచి వెళ్లిన వారేనని, ఎన్టీఆర్ పేరును తొలగిస్తుంటే వారంతా ఎందుకు కళ్ళు మూసుకున్నారని ఆయన ప్రశ్నించారు. తెలుగు ప్రజలతో ఎన్టీఆర్‌కు వీడదీయరాని అనుబంధం ఉందని, కేవలం పేరు తొలగించినంత మాత్రాన, ప్రజల గుండెల్లో నుంచి ఎన్టీఆర్ పేరును తీసివేయలేరని అన్నారు. 5 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని, చివరకు ప్రభుత్వ భూములు కూడా తెగనమ్మి అప్పులు తెస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌పై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వివిధ కులాలకు సంబంధించి 130కి పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లు, డైరక్టర్లను నియమించారని, కార్పొరేషన్లకు ఒక పైసా కూడా కేటాయించకపోవడం వల్ల వారంతా ఉత్సవ విగ్రహాలులాగా మారారని అన్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి మాఫియా చెలరేగిపోతుందని, వైసీపీ నేతనే కాంట్రాక్టర్ల అవతారమెత్తి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరిట ఒక చేత్తో వంద రూపాయలు వచ్చి, ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచుతూ మరో చేత్తో జనం నుంచి వెయ్యి రూపాయలు పిండుతున్నారని అన్నారు. ప్రజలు ఇప్పటికే వైసీపీని ఛీ కొడుతున్నారని, ఈ సారి వారంతా తెలుగుదేశం వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారని నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు పొదిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టి తీరుతామని స్పష్టం చేశారు. జగన్ దురాగతాలను ప్రతి ఒక్కరూ గమనించి, రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, తెలుగు యూత్ అధ్యక్షులు తొట్టెంపూడి మాల్యాద్రి, మహిళా కమిటీ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యేజెస్, బీసీసెల్ అధ్యక్షులు ఒగుబోయిన యానాది, నాయకులు మద్దసాని మహేంద్ర, బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీనివాసులు, అమరనేని రాములు, రావినూతల రమేష్, మర్రిబోయిన శ్రీహరి, అన్ని గ్రామాల పార్టీల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొదలైన ఎమ్మెల్సీ ఎన్నికల వేడి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** జిల్లాలో మళ్ళీ ఎన్నికల వాతావరణం నెలకొంటోంది...తూర్పు రాయలసీమ (నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం) నియోజకవర్గ ఎమ్మెల్సీ (పట్టభద్రులు-ఉపాధ్యాయులు) ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని రాజకీయపార్టీలు ఇందుకు సమాయత్తం అవుతున్నాయి. నియోజకవర్గంలోని రెండు స్థానాలకు అన్ని పార్టీలకన్నా ముందే అధికార వైసీపీ తమ పార్టీ అభ్యర్థుల పేర్లు ప్రకటించిన విషయం విదితమే. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని ఎప్పుడో ప్రకటించిన వైసీపీ తాజాగా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రెడ్‌క్రాస్ చైర్మన్-కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేత పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేరును ప్రకటించిన విషయం విదితమే. ఇక ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ కంచర్ల శ్రీకాంత్‌ను తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించగా పీడీఎఫ్ అభ్యర్థులుగా బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పేర్లు వినిపిస్తుండం గమనార్హం. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2017లో నమోదు చేసుకున్న పాత ఓట్లన్నీ రద్దవడంతో తాజాగా జరిగే ఎన్నికలకు తిరిగి ఓటర్లుగా నమోదు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు సంబందించిన వెబ్‌సైట్ శనివారం ఓపెన్ కావడం గమనార్హం. దీనితో ఆయా రాజకీయపార్టీలతోపాటు ఎపోటీలో నిలబడాలనుకొనే అభ్యర్థులు ఓటర్ల నమోదు కార్యక్రమంలో పడిపోయారు. తమకు అనుకూలమైన వారిని ఓటర్లుగా చేర్చే ప్రక్రియను ఇప్పటికే మొదలుపెట్టారు. కాగా త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు చివరితేదీ ఈనెల 7 కావడం గమనార్హం. తుది ఓటర్ల జాబితా ఈ నెల 31న ప్రకటించడం జరుగుతుంది. 2017 నాటికి వున్న ఓటర్ల సంఖ్య, 2017 ఫిబ్రవరి 20 నాటికి తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో పట్టభద్రులకు సంబంధించి 44,433 మంది పురుషులు, 23,107 మంది స్త్రీలు, ఇతరులు ఏడుగురు కలిపి మొత్తం ఓటర్ల సంఖ్య 67,547గా వుంది. ఇక ఉపాధ్యాయ ఓటర్లు 3803 మంది పురుషులు, 2120 మంది స్త్రీలు మొత్తంగా 5923 మంది వున్నారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఈ ఓట్లన్నీ రద్దయ్యాయి. ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కావాలంటే.ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్లుగా నమోదయ్యేవారు నెల్లూరుజిల్లాలో నివాసం కలిగివుండాలి. 2016 నవంబర్ 1 నుండి 2022 అక్టోబర్ 31 వరకు మూడేళ్లపాటు హైస్కూల్స్, కాలేజీలు, యూనవర్శిటీలలో అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా పనిచేసివుండాలి. వీరు ఫారమ్-19ను సర్వీస్ సర్టిఫికేట్‌తోపాటు సంబంధిత హెడ్‌మాస్టర్-ప్రిన్స్‌పాల్‌తో ధృవీకరింపజేయాలి. అదేవిధంగా నివాస ధృవీకరణకు ఆధార్‌కార్డు-రేషన్‌కార్డు జెరాక్స్‌తోపాటు దరఖాస్తుదారుడి పాస్‌పోర్టు సైజ్ ఫోటో జతచేయాల్సివుంది.పట్టభద్రుల నియోజకవర్గానికి.ఇక పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి నెల్లూరుజిల్లా నివాసి అయివుండాలి. 2019 అక్టోబర్ 31 నాటటికి డిగ్రీ ఉత్తీర్ణత అయివుండాలి.. వీరు ఫారమ్-18తోపాటు గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్టేషన్ చేయించిన డిగ్రీ జెరాక్స్ సర్టిఫికేట్లు జతచేయాల్సివుంది. అదేవిధంగా నివాస దృవీకరణకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు కాపీలను, పాస్‌పోర్టు సైజ్ ఫోటోను ఫారమ్-18తో జత చేయాలి.

## ఆశ్రితా రెడ్డికి స్పీకర్ సన్మానం

**వెంకటాచలం లక్టోబర్ 3 ప్రభాతవార్త:** వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్‌లో దశరా వేడకులు సందర్భంగా లోక్ సభ స్పీకర్ శ్రీఓం బిర్లా,మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు సమక్షంలో మహిషాసుర మర్ధిని నృత్యం ప్రదర్శించి ప్రేక్షకులను ఎంతోగానో అలరింపజేయడంతో లోక్ సభ స్పీకర్ శ్రీఓం బిర్లా,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు ఆశ్రితా రెడ్డి సన్మానించి సత్కరించారు.

## నేడు కిసాన్‌క్రాఫ్ట్‌కి మాజీ ఉపరాష్ట్రపతి రాక



**పొదలకూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త:** పొదలకూరు మండలంలోని ప్రభగిరి పట్టణం వద్ద నేర్మించిన కిసాన్ క్రాఫ్ట సంస్థను పరిశీలించేందుకు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మంగళవారం సందర్శించనున్నారు. ఆయనతోపాటు ఇతర ప్రముఖులు పాల్గొంటారని కిసాన్ క్రాఫ్ట సంస్థ అధి కారప్రకటన విడుదల చేసింది.కిసాన్ క్రాఫ్ట్ ప్యాక్టరీలోని వ్యవసాయ యంత్రాల సౌకర్యాలను సందర్శించి కిసాన్ క్రాఫ్ట్ బృందంతో సమావేశం అవుతారని తెలిపారు.తొలుత ఉత్సవదీపం వెలిగించడం ,వేదికపై ప్రముఖుల పరిచయం, కిసాన్ క్రాఫ్ట్ చైర్మన్ ద్వారా వెంకయ్యనాయుడుకు గౌరవసన్మానం మరియు అభినందన ప్రసంగం,అనంతరం భారత మాజీ ఉపరాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని సంస్థ వారు తెలిపారు.

## మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపును సత్కరించిన కావలి ఎమ్మెల్యే

**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పూలబొకె అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. సోమవారం జరిగిన ముప్పవరపు సన్మాన సభలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## పనుల గుర్తింపు గ్రామసభ




**జలదంకి, అక్టోబర్3, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీలో మహాత్మాగాంధి జాతీయగ్రామీణ ఉపాదిహామీ పనుల గుర్తింపు ప్రణాళికా గ్రామ సభ సోమవారం నిర్వహించారు.స్తానిక సచివాలయ సమావేశపు హాలులో జరిగిన సభ సర్పంచ్ ఇంద్ల సుధాకర్ ఆధ్యక్షతను జరిగింది ఈసందర్భంగా అవసరమైన పనులను గుర్తించారు.అలాగే హౌసింగ్‌కు సంబంధించి ఎన్ని ఇంళ్లు మంజూరయ్యాయి వాటి పురోగతి, రైతుబరోసా కేంద్రాలలో కర్షకులకు అందుతున్న సేవలు,ఆశా వర్కర్ల పనితీరు, వాలంటీర్ల పనివిధానం,ఇలా అన్ని డిపార్‌మెంట్ల పురోగతి తదితరాలపై సమగ్రంగా చర్చించారు.ఆయా శాఖలకు సంబందించిన భాద్యులు తమ పరిధిలో జరుగుతున్న వైనాన్ని విశదీకరించారు. కార్యక్రమంలో జట్.పి.టి.సి సభ్యురాలు మేదరమెట్ల.శివలీలమ్మ,ఉపసర్పంచ్ దగ్గుమాటి .మాల్యాద్రిరెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పొల్గొన్నారు.

## కంటి ఆపరేషన్‌కి సేవాగుణ ఫౌండేషన్ చేయూత



**వరికుంటపాడు, అక్టోబర్3, ప్రభాతవార్త:** పేదల కష్టాలను తామున్నామంటూ ఆదుకుంటున్న సేవాగుణ ఫౌండేషన్ మరోమారు తన దాతృత్వాన్ని చాటుకుంది.మండలంలోని ఎర్రం రెడ్డి గ్రామానికి చెందిన కె.మనోజ్ అనే యువ కునికి కంటి ఆపరేషన్ నిమిత్తం గండిపాళెం సేవాగుణ ఫౌండేషన్ సభ్యులు ఆరు వేల రూపాయలను విరాళంగా అందజేశారు. అతనికి చిన్ననాటినుండే కంటి చూపు పూర్తిగా కనపడకపోవడంతో వైద్యుల సూచనలమేరకు బెంగుళూరుకు వెళ్ళేందుకు కనీస వైద్య ఖర్చుల నిమిత్తం సేవాగుణ ఫౌండేషన్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.గతంలో అనేకమార్లు వివిద వ్యక్తులకు తమవంతు సాయాన్ని చేసి ప్రజల మన్ననలను పొందిన ఫౌండేషన్ నేడు అందుడికి సహాయం చేయడంపట్ల స్తానికులు వారి సేవలను కొనియాడు తున్నారు.ఈకార్యక్రమంలో గండిపాళెం గ్రామ సర్పంచ్ భర్త ఆర్.తిరుపతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి కలిగిరి మండల పార్టీ అధ్యక్షులుగా బిజ్జం క్రిష్ణారెడ్డి.

**కలిగిరి, అక్టోబర్03, ప్రభాతవార్త;** తెలుగుదేశంపార్టీ కలిగిరి మండల అధ్యక్షులుగా బిజ్జం క్రిష్ణారెడ్డిని ప్రకటించారు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు. సోమవారం బొల్లినేని క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బొల్లినేని వెంకట రామారావు క్రిష్ణారెడ్డిని మండల పార్టీ అధ్యక్షులుగానూ,మండల ప్రదాన కార్యదర్శి గా పూసాల వెంగపనాయుడు( రావులకొల్లుస ర్పంచి)ని ప్రకటించారు.అదేవిదంగా వింజమూరు టిడిపిమండల అధ్యక్షులుగా రఘునాద రెడ్డిని బొల్లినేని ప్రకటించారు. ఈసందర్బంగా పార్టీసమావేశంలో బొల్లినేని మాట్లాడుతూ రోబోయే2024 ఎన్నికలకు ఇప్పటినుండే పార్టీ కసరత్తు చేస్తుందన్నారు. అందులో బాగంగానే పార్టీపై ప్రత్యేకదృష్టి సారించినట్లు రామారావు తెలిపారు. ఇప్పటివరకూ ఉన్న అద్యక్షులు వారి సొంత పనులవల్ల ఇబ్బందులు పడుతున్నందున వారి అనుమతితో, టిడిపి కుటుంభసబ్యుల అనుమతులతోనే పార్టీ అధ్యక్షులను మార్చడం జరిగిందన్నారు. బిజ్జంక్రిష్ణారెడ్డి గతంలోనూ పార్టీ అద్యక్షులుగా ఎనలేని కృషిచేసి ఉదయగిరి గెలుపుకు ముఖ్యభూమిక పోషించారన్నారు. అందుచేతనే కలిగిరి మండల నాయకుల కోరికమేరకు క్రిష్ణారెడ్డిని అద్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈసందర్బంగా నూతన అధ్యక్షులను ఎన్నుకున్న బొల్లినేనికి కలిగిరి, వింజ మూరు మండల నాయకులు కృతజ్ఞతలు తెలుపుకుంటూ 24ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లినేని రామారావు, కాకు ప్రసాద్,చీమల తాతయ్య, గంజం రాఘవేంద్ర,పూసాల వెంగపనాయుడు, మొక్కా హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అబ్రహం పాస్టర్ మృతి- పలువురి సంతాపం



**వలేటివారిపాలెం అక్టోబరు 3, ప్రభాతవార్త:** వలేటివారిపాలెం మండలంలో షీయోను ప్రార్ధనామందిర నిర్వహకులు అబ్రహం పాస్టర్ (60) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో పలువురు బందుమిత్రులు ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన మృతదేహానికి చర్చిప్రాం గణంలోనే పలువురు మతవిశ్వాసకులు అంత్యక్రియలు నిర్వహించారు.గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామానికి చెందిన ఈయన హిందూమతం నుంచి క్రైస్తవమతంలో చేరారు.వివాహబందం లేకుండా సుమారు 30ఏళ్ల కిందట వలేటివారిపాలెం వచ్చి చేరారు.క్రైస్తవమతవ్యాప్తికి కృషిచేశారు. వలేటి వారిపాలెంలో షీయోను ప్రార్ధన మందిరాన్ని ఆయన స్వంత కృషితో నిర్మించారు.ప్రతి ఆదివారం నిర్వహించు ప్రార్ధనకార్యక్రమాల్లో సుమారు 500మందికి పైగా పాల్గొనడం ఆనవాయితీ.పరిసర ప్రాంతాలలో ఈయన అబ్రహం పాస్టర్‌గా మంచి పేరు సంపాయించారు.ఈ నేపద్యంలో గత వారం రోజులుగా ఆయన అనారోగ్యంతో గుంటూరు జనరల్ హాస్పటల్‌లో చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందారు. వలేటివా రిపాలెం షియోను మందిరంలో గల ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించా రు.మృతుని మంచితనం గురించి చర్చించుకున్నారు.క్రైస్తవమతబోధకులుగా ఆయన పొందిన గుర్తింపును విశ్లేంచుకున్నారు.ఈ కార్యక్రమంలో చల్లా శ్రీనివాసరావు,ఎండ్లూరి పుల్లయ్య,చల్లా హనుమం తరావు, యాకోబు,ఎరుకలయ్య, కోటయ్య,ఉప్పలపాడు మాజీ సర్పంచ్ సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శింగమనేనిపల్లెలో రాజేష్ సేవాకార్యక్రమాలు



**వలేటివారిపాలెం అక్టోబరు 3, ప్రభాతవార్త:** వలేటివారిపాలెం మండలంలోని శింగమనేనిపల్లెలో తెదేపా నెల్లూరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వ్యక్తులను ఆదుకోవడం మానవత్వమన్నారు.భగవంతుడు తనకు ఈ అవకాశం,ఆసక్తి కల్పించడం నా పూర్వజన్మ సుకృతమన్నారు.అవసరమైన బాధితులకు తన శాయశక్తుల సహకరిస్తానని తెలిపారు.గత కొంతకాలంగా ఆయన పలువురి బాధితులను సందర్శించి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండం పాఠకులుకు విధితమే.ఇందులో బాగంగా ఆదివారం ఆయన శింగమనేనిపల్లె వచ్చారు.సర్పంచ్ అత్తగారైన అత్తోటి అంజమ్మ ఇటీవల మృతిచెందారు.దీంతో రాజేష్ సర్పంచ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం దైనందిన కార్యక్రమాలకు ఇబ్బందిపడుతున్న షేక్ రసూల్ మరియు గుంజి మల్లికార్జునలకు ట్రైసైకళ్లను అందచేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ బీబ్జాన్‌కు రూ.10 వేలు, పాలకీటి బ్రహ్మయ్యకు మరో రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు రాజేష్ అనుచరులు ఇంటూరి సింహాద్రి,నూకవరం శ్రీహరి కొండముదుసుపాలెంకు చెందిన మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు,మాలకొండ ఆలయ ట్రస్టుబోర్డు మాజీ డైరక్టర్ పొడపాటి వంశీ,చింతలపూడి తిరుపతనాయుడు,స్దానిక నేతలు అత్తోటి వెంకటేశ్వర్లు, అత్తోటి సారధి, బత్తిన ప్రసాద్‌తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో శ్రీ కామాక్షి దేవి



అల్లూరు, అక్టోబరు 3 ప్రభాతవార్త అల్లూరు శివాలయం వద్ద వెలసి వున్న శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్స వాలలో భాగంగా సోమవారం శ్రీ కామాక్షి దేవి దుర్గాదేవి అలం కారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ స్వామి శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి అనంతరం సాయంత్రం వేళ విశేష పూల అలంకరణతో శ్రీ కామాక్షిదేవి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో ప్రజలకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## బాబా మందింరంలో నేటినుండి ఆరాధనా మహోత్సవాలు



**నెల్లూరు అక్టోబర్3 ప్రభాత వార్త-హరనాధపురం** నగరం లోని స్దానిక బాలాజీనగర్ అద్దా ల సా యిబాబా మందిరంలో నేటి నుండి శ్రీసాయి బా బా 104వ మహాసమాది ఆరాధన మహో త్స వాలను వైభవంగా నిర్వహించనున్నామని మం దిర నిర్వా హకులు మధుసాయి తెలి పారు. సోమవారం మం దిర ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేది మంగళవారం నుండి 6వ తేది గురువారం వరకు బాబావారి మహా సమాది ఆరాధనా మహోత్స వాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్త చేశామ న్నారు. భక్తుల సహకారంతో శ్రీశిరిడీపుణ్యక్షేత్ర సాం ప్రదాయం ప్రకారం బిక్షాటన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. మంగళవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, బుధవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అభిషేకాలు, అఖండ సాయినామ సంకీర్తనలు, మద్యాహ్నహారతి,అన్నసమారాధన, సామూహిక విష్ణుసహస్రనామ పారాయణ, సాయి సచ్చరిత్ర పారాయ ణము, పల్లకీసేవ, ఊంజల్ సేవ, శెజ్ హారతి, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. 6వ తేది గురువారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సాయి సచ్చరిత్ర పూర్తి గ్రంద త్ఖండ పారాయణం నిర్వహిస్తామని తెలిపారు. సాయి భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆయల గౌరవ సలహాదారులు పోబోలు రామసుబ్బయ్య సాయి భక్తులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు



**రాపూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెంచలలక్ష్మీనరసింహా స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు శరణ వరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం విజ యలక్ష్మీ దేవిఅలంకారంలో భక్తులకు దర్శనమిచ్చా రు.ఉదయం అ మ్మవారికి ప్రత్యేకంగా పూజా కార్య క్రమాలు నిర్వహించి ఆస్దాన సేవ నిర్వహించారు. సా యింత్రం అమ్మవారికి విద్యాలక్ష్మీ అలంకారం నిర్వ హించి పూజలు చేశారు .ఈకార్ యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, ఇఒ జొల్లు వెంకటసు బ్బయ్య,పలువురు పాలక మండలి సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కళాశాలల్లో తరగతులను అడ్డుకున్న పిడిఎస్‌యూ



**నెల్లూరు, అక్టోబరు3 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ నిబంధలనకు వ్యతిరేఖంగా దశరా సెలవల్లో తరగతులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలను సోమవారం పిడిఎస్‌యూ నాయుకలు తనిఖీచేశారు. తరగతి గద్దుల్లో విద్యార్థులు ఉండటాన్ని గమనించి వారిని బయటకు పంపివేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్ మాట్లాడుతు ఈనెల 2వ తదీనుండి 9వ తేదీ వరకు జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం దశరా సెలవులు ప్రకటించటం జరిగిందన్నారు. అయినా నగరంలో కొన్ని కళాశాలలు తరగతులు నిర్వహిస్తు నిబంధలను అతిక్రమిస్తున్నాయన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు అన్నమయ్య సర్కిల్‌లో కళాశాలను తనిఖీచేయగా విద్యార్థులు ఉన్నట్లు తాము గుర్తించామని ఈ విషయమై ఇంటర్‌బోర్డు ఆర్‌ఐఒ కి సమాచారం అందించటం జరిగిందన్నారు. ఇప్పటికేనా కళాశాలల యాజమాన్యాలు నిబంధలను పాటించి విద్యార్థులై ఒత్తిడి తగించాలని కోరారు. సెలవల్లో కళాశాలలను నిర్వహిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్‌కె.షారూఖ్,విష్ణు, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిగా మహాలక్ష్మి అమ్మవారు



**చేజర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** చేజర్ల మండలం బోడి పాడులో వేంచేసియున్న మహాలక్ష్మి అమ్మవారు సోమ వారం ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవిన వరాత్రి ఉత్స వాల్లో భాగంగా 7వరోజు అమ్మవారికి నగ దు నోట్లతో అ లంకరించారు. ఉభయకర్తలుగా పాల కొండరత్నారెడ్డి ఆయన సతీమణి విజ య మ్మలు వ్యవ హరించారు. రోజుకో అలంకారంలో అమ్మవారికి ప్రతి రోజు పూజలు , భజనలు నిర్వహిస్తున్నారు. రంగు రం గుల పూలతో, నగదునోట్లతో అమ్మవారిని అలంక రించడం భక్తులను ఆకట్టుకుంది. ఉదయం హారతి, మహా నివేదన, మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఆలయానికి చేరుకొని ప్రనత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భజనలు, పూజలు నిర్వహించారు.భక్తులు అమ్మవారికి నైవేథ్యాలు సమర్పించారు. భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## లయన్‌క్లబ్ ఆద్వర్యంలో డాక్టర్లకు ఘన సన్మానం




**బుచ్చి అక్టోబర్ 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని లయన్స్‌క్లబ్, అనన్య డయోబిటిక్ సెంటర్,ఎస్ఆర్ దంతవైద్యశాల సంయుక్తంగా మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ప్రజలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ముఖ్య అతిధిగా లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఫైవ్‌స్టార్ పిఎంజిఎఫ్ లయన్ కె లీలాదర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె కామాక్షయ్యను,డాక్టర్ జావిద్‌ను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి వెంకటేశ్వర్లు, సెక్రటరీ లయన్ టివి రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ ఎం బాస్కర్, పాస్ట్ ప్రెసిడెంట్లు లయన్స్ క్లబ్ సభ్యులు పైడా రవీంద్రబాబు,దర్శి బాలనరసింహరావు,గాదంశెట్టి సత్యనారాయణ,కనిగెల్పుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో 2022 సంవత్సరంలో వెయ్యి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే నినాదంతో మొదలైన కార్యక్రమంలో భాగంగా సోమవారం కావలి ఇందిరానగర్ సచివాలయ ప్రాంగణంలో 59 మొక్కలు నాటారు. నేటికి మొత్తం 886 మొక్కలు నాటి అందరి మన్ననలు పొందింది ఈ సంస్థ. ఈ సందర్భంగా సచివాలయ వెల్ఫేర్ అధికారి మల్లికార్జునరావు మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ సభ్యులు పర్యావరణ పరిరక్షణ కోసం ఒక యుద్ధంలా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయమన్నారు. మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా సచివాలయంలో జామ, వాటర్ ఆపిల్ మొక్కలు నాటడం సంతోషంగా వుందన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకొచ్చి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.అజిత్‌బాబు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, వాలంటీర్లు సయ్యద్ సుభాని, నీలిమ, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



**నెల్లూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని పొగతోటలో ఉన్న లోటస్ ఆసుపత్రిలో ప్రముఖ కీళ్ళు, నరములు, జాయింట్ రీప్లేస్‌మెంట్ వైద్య నిపుణులు డాక్టర్ టి.గోపాలకృష్ణయ్య మంచానికే పరిమితమైన ఓ మహిళకు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు సోమవారం నగరంలోని ఆ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ టి.గోపాలకృష్ణయ్య మాట్లాడారు. నాయుడుపేటకు చెందిన 54 ఏళ్ళ ఏ.లక్ష్మమ్మ ఒక ఏడాది క్రితం రెండుమోకాళ్ళ మార్పిడి ఆపరేషన్‌ను తిరుపతిలో చేయించుకున్నారని, ఆ తరువాత ఆమె క్రిందపడటంతో కుడి మోకాలు జాయింట్ కదలడం జరిగిందని ఆయన తెలపారు. దానితోపాటు ఇన్‌ఫెక్షన్ చేరడంతో ఆమె నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైందని, మరలా తిరుపతిలోనే శస్త్రచికిత్స చేసి సిమెంటు స్పెక్సర్ ఉంచారని గోపాలకృష్ణయ్య వెల్లడించారు. లోపల ఎముక దెబ్బతినడం వల్ల ఆమెకు స్పెషల్ జాయింట్ రీప్లేస్‌మెంటు చేయవలసిన అవసరముందన్నారు. ఈ క్రమంలో వారి కుటుంబసభ్యులు ఆమెను తీసుకుని తమ ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. రోగి స్థితిగతులను పరీక్షలను చేసి నిర్ధారించుకుని గతంలో అమర్చిన సిమెంటు స్పెక్సర్ తీసివేసి దాని స్థానంలో ఆర్‌హెచ్‌కె ప్రక్రియ ద్వారా జర్మనీకి చెందిన అత్యుత్తమ లింక్ కంపెనీ పరికరాన్ని ఉపయోగించి ఆమెకు శస్త్రచికిత్సను పూర్తి చేశామని పేర్కొన్నారు. రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యవంతంగా ఉందని తెలపారు. ఈ సమావేశంలో ఆ వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.మురళీకృష్ణ, మేనేజర్ యు.అజయ్‌కుమార్, పిఆర్‌ఓ దగ్గుపాటి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నెల్లూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో నెలకొని ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీవైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన వైద్యశాల వద్ద బైఠాయించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కండె.కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు జీజీహెచ్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలో అందించాలన్నారు. ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక వైద్య పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో రేడియాలజిస్టు లేకపోవడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు డబ్బుగుంట.శ్రీనివాసులు, దేవతాటి.సతీష్, గోను.చైతన్య, తరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకౌలు వేలంపాట



**జలదంకి, అక్టోబర్3, ప్రభాతవార్తః** మండలం బ్రాహ్మణక్రాక రామలింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వా మి దేవస్తానాల భూములకౌలు వేలంపాటలు సోమవారం నిర్వహించారు. కార్యనిర్వహణాదికారి మల్లికార్జున రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్లు తుమ్మల.శ్రీకాంత్, వేలమూరి పాండురంగారెడ్డి సమక్షంలో స్తానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఈప్రక్రియను చేపట్టారు. వేలంపాట ముఖ్యషరతులు, నియమనిభందనలగూర్చి వివరించిన అనంతరం పాటను బహిరంగంగా చేప ట్టారు. ప్రకటించిన ధరవత్తు చెల్లించి రైతులు పాటలో పాల్గొన్నారు. 2022, 2023 ఒక్క సంత్సరం కాలపరిమితిగా నిర్ణయించిన ప్రకారం హెచ్చు పాటదారుడు ఏడాదికి అడ్వాన్సు మక్తా చెల్లించి తగురసీదు పొందారు. కార్యక్రమంలో పంచాయతీలోని రైతులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్‌పేరు మార్పును వెంటనే ఉపసంహరించుకోవాలి



**కొండాపురం, అక్టోబర్3, ప్రభాతవార్తః** ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం వెంటనే ఉపసం హరించుకోవాలని టి.డి.పి ఉదయగిరి ఇన్‌చార్జ్ బొల్లినేనివెంకటరామారావు డిమాండ చేశారు. సోమవారం ఆయన కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామంలో వున్న ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ వై.సి.పి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి కక్షకట్టి ఒక జిల్లాకు ఎన్.టి.ఆర్ పేరుపెట్టి ప్రజలను మోసగించి ఎన్.టి.ఆర్‌హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎన్.టి.ఆర్ పేరు మరలా పునరుద్దరించేంతవరకు మాపోరాటాలు కొనసాగుతాయన్నారు. మండల కేంద్రాలలలో రిలేనిరా హారదీక్షలు చేపట్టేందుకు వెనుకాడబోమన్నారు. తక్షణమే ఎన్. టి.ఆర్ యూనివర్సిటీ పేరు అమలులో వుండేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రజల గుండెల్లో నేటికి కూడా ఎన్.టి.ఆర్ పేరు చిరస్తాయిగా నిలిచిన వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తి పేరు తొలగించడం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నార న్నారు. ఈకార్యక్రమంలో చెంచల్‌బాబు యాదవ్, యారవ కృష్ణయ్య, చెరుకూరు వెంకటాద్రినాయుడు, తల్లపనేని లక్ష్మీనారాయణ, దాసరి అశోక్, తదితర నేతలు వున్నారు.

## పోలినేని కుటుంబానికి అండగా ఉంటా



**కొండాపురం, అక్టోబర్3, ప్రభాతవార్తః** పోలినేని కుటుంబానికి అండగా వుంటానని టి.డి.పి ఉదయగిరి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు అన్నారు. సోమవారం ఆయన పోలినేని నివాసానికి వెళ్ళి కుటుంబానికి అండగా వుంటానని దైర్యంచెప్పి 50,000రూపాయల నగదును ఆయన కుటుంబానికి అందజేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలినేని కుటుంబం పార్టీకి ఎంతో సేవచేసి మండలంలో పార్టీకి ప్రాణంపోశారన్నారు. అలాంటి వ్యక్తి ఇపుడు మనమద్యలో లేకపోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఈయన వెంట టి.డి.పి నేతలు తదితరులు వున్నారు.

## బాబామందిరంలో వార్షికోత్సవ వేడుకలు



**విడవలూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని దంపూర్ గ్రామంలోని సాయిబాబా మందిరంలో 14వ వార్షికోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. బాబాని పలురకాల పూలతో అందంగా అలంకరించారు. స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గోని బాబాను దర్శించుకున్నారు.

## దంపూర్‌లో గ్రామసభ



**విడవలూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త** విడవలూరు మండలం దంపూర్ గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ది మరియు ప్రభుత్వ సంక్షేమపథకాల గురించి గ్రామసభలో చర్చించడం జరిగింది. దంపూరు గ్రామ సర్పంచ్ సురేంద్రరెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తు ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరు కలిసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పంచాయితీ సెక్రటరీ మేరి కిరణ్మయి మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా వాలింటర్లు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులను గుర్తించి సంక్షేమ ఫలాలు అభివృద్ది వారికి అందెలే మరింత బాగా పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు నారాయణ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఇంటి ముగింటకే వైద్యసేవలు



**కందుకూరు, అక్టోబర్3, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి వైద్య విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చినట్లు శాసనసభ్యు దుమానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కందుకూరు ఏరియా వైద్యశాలలో అభివృద్ధి కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో కావాల్సిన వసతుల గురించి చర్చిం చారు. వైద్యులను వివరాలుఅడిగి తెలుసుకున్నారు. కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన బీబీజాన్‌ను సన్మానించారు. ఆమె ఏరియా వైద్యశాలలో గతనెలలో 25వేల రూపాయలు విరాళం ఇవ్వడమే కాకుండావైద్యశాలకు ప్రసవం కోసం వచ్చిన గర్భిణీస్త్రీలకు 60జుబ్బాలను అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేవైద్యుల సమక్షంలో సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఇంటింటికే వైద్యుడు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. ఇక నుంచి గ్రామాలలో సైతం ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందిస్తారని వెల్లడించారు. వైయస్సార్ హెల్త్ క్లీనిక్‌ను బలోపేతం చేశారని చెప్పారు. 67రకాల మందులను 14రకాల వైద్యపరీక్షలు ఈ హెల్త్ క్లీనిక్‌లో చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నెల 15నఆరోగ్యమస్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలోనే వైద్యసేవలు అందుతాయని బాధితులు సుదూర ప్రాంతాలకు రావాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. రక్త పోటు, మధుమేహం, మలేరియా, డెంగ్యూ, గర్భనిర్ధారణ, క్యాన్సర్ తదితర రోగాలకు సంబంధించి గ్రామస్థాయిలోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 278కేంద్రాలలో భవనాలు నిర్మించి హెల్త్ క్లీనిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## పలువురికి ఆర్థిక సహాయం అందజేత



**కందుకూరుటౌన్, అక్టోబర్3, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నియోజ కవర్గంలో పలు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. టిడిపి నేతలను కలుసుకుని మాట్లాడారు. పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు. వివిపాలెం మండలంలోనిసింగమనేనిపల్లెలో ఎస్‌కె రసూల్‌బీ, గంజి మల్లికార్జునలకు ట్రైసైకిల్‌తో పాటు ఇంకొకరికి 10వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందించారు. గుడ్లూరు మండలం దప్పళంపాడుకు చెందిన టిడిపి సీనియర్‌నేత వలేటి వెంకటేశ్వర్లును పరామర్శించారు. అదే మండలంలోని పాజర్ల గ్రామంలోని టిడిపి కార్యకర్త వెంకటేశ్వర్లును పరామర్శించడంజరిగింది. కందుకూరు పట్టణంలో ఎస్‌కె రూబీ, ఎస్‌కె ఖాధర్‌బాషా వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. అనంతరం కోవూరు రోడ్డులోని దుర్గమ్మ గుడిలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై గుడిఅభివృద్ధికి ఒక లక్షా1,116లను విరాళంగా అందించారు. దుర్గమ్మకు పూజలు చేశారు. అనంతరం తూర్పు కమ్మపాలెంలోని బంగారమ్మగుడిలో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరైయ్యారు.

## మండల కేంద్రాల్లో టిడిపి ఆందోళన




**కందుకూరు, అక్టోబర్3, ప్రభాతవార్త** గత రెండు రోజుల నుంచి తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేసింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిన్న పంచాయతీ నిధులను రాష్ట్రప్రభుత్వం దారి మళ్ళించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. సోమవారం వివిధ మండలకేంద్రాలలో దీక్ష చేపట్టారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చి వైయస్సార్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేశారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. మండలకేంద్రమైన ఉలవపాడు ఎన్‌టిఆర్ విగ్రహం వద్దఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు పార్టీ పరిశీలకుడు పొదిలి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## 11 కెవి విద్యుత్ తీగ తెగి రెండు పాడి గెదెలు మృతి



**ఉదయగిరి అక్టోబర్ 3 ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరి ధిలోని అప్పసముద్రం గ్రామంలో11 కెవి విద్యుత్ తీగలు తగిలి రెండు పాడిగెదేలపైన పడడంతో అవి మృత్యువాత పడ్డాయి. మోడీ రా మాంజనేయులు అనేవ్యక్తికి చెందిన గెదెలు రోజులాగా మేతకోసం గ్రామానికి సమీపంలోని పంట పొలంలోకి మేతకు తీసుకొని వెళ్లాడు. ఈ క్రమంలో మేత మేస్తున్న గేదెలపై 11కెవి విద్యుత్ తీగలుతెగిపడి పెద్దగా మంటవచ్చి అవి మృత్యువాతపడ్డాయి. అనంతరం ఈవిషయం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కుటుంబానికి జీవనాధారమైన గెదెలు చనిపోవడంతో రైతు మోడి ఆంజనేయులు తీవ్ర ఆవేదనకు గురైయ్యారు.

## నిఘానేత్రం ఏర్పాటు చేసిన పోలీసులు



**ఉదయగిరి అక్టోబర్ 3 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామం బస్టాండ్ సెంటర్‌లో, గంగిరెడ్డిపల్లి సెంటర్‌లో ఉదయగిరి పోలీసులు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి అంకమ్మ మాట్లాడుతు జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు ఉదయగిరి సిఐ గిరిబాబు సూచనల మేరకు ఉదయగిరి మండల పరిధిలోని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీని వలన నేరస్తులను త్వరితగతిన గుర్తించి నేరాలు అదుపు చేయుటకు ఎక్కువ అవకాశం కలదని చెప్పారు. ప్రతి గ్రామంలో మూడు కెమెరాలు చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

## పేదకుటుంబాలకు వితరణ



**బిట్రగుంట, అక్టోబర్3, ప్రభాతవార్తః** బోగోలుమండలం కప్పరాళ్ళతిప్ప బోడెంపేటకు చెందినమూడు నిరుపేదకుటుంబాలకు సోమవారం సేవాతత్పరుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కాంద్ర.సతీష్‌నాయుడు వితరణగా అందజేసిన పదివేల రూపాయల విలువజేసే నిత్యావసర వస్తువులను స్తానిక యువత పీట్ల ప్రత్యూష, శరత్ కుమార్, మనోహర్ సోమవారం పంపిణీచేశారు. ఈసందర్భంగా ప్రత్యూష మాట్లాడుతూ తల్లి, దండ్రులు లేని అనాద కుటుంబాల ఆర్దిక పరిస్తితి గురించి సతీస్‌నాయుడు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన సానుకూలంగా స్పందించి వీటిని అందజేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మండల దివ్యాంగ ప్రతినిది రవి, అమృత్, ఆదర్స్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలకు అడ్డంకులు పెడ్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** కులాంతర వివాహాలు చేసుకున్న వారికి లక్ష రూపాయలు ప్రోత్సాహక పారితోషకం ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తోందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. సోమవారం కావలి తహశీల్దార్ మాధవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ పథకం ఎవరికి చెందకుండాపోతుందని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న ఇద్దరు 10వ తరగతి పాసై వుండాలని, మూడు ఎకరాలు మించి పొలం వుండకూడదని ప్రభుత్వం ఆంక్షలు విధించిందన్నారు. అంతేకాకుండా నాలుగు చక్రాల వాహనం వుండకూడదని, 250 యూనిట్లు కన్నా కరెంటు బిల్లు ఎక్కువ రాకూడదని, మాల, మాదిగలు వివాహం చేసుకుంటే ఈ పథకం వర్తించదని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అలాగే సంవత్సరానికి లక్షా 50 వేల రూపాయలు కన్నా ఎక్కువ ఆదాయం వుండకూడదని కూడా ఆంక్షలు విధిస్తూ ఈ పథకం లబ్దిదారులకు అందకుండా పక్కదోవ పట్టిస్తుందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వాలు ఎటువంటి ఆంక్షలు విధించకుండా ఈ పథకాన్ని అమలు చేశాయన్నారు. ప్రస్తుత జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఈ పథకం డబ్బులు ఇవ్వలేదన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి ఓట్ల కోసం ఆంక్షలతో కూడిన పథకాన్ని తెచ్చారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్డా వాసు, ఆలూరి బ్రహ్మయ్య, మధు, దళిత నేతలు పాల్గొన్నారు.

## వృద్ధులు ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు



**కోవూరు, అక్టోబర్3 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ సీజన్‌లో వృద్ధులు ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న వృద్ధుల ఆశ్రమంలో సోమవారం ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఆహారాన్ని మితంగా తీసుకుని యోగా, వ్యాయామం పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక మొండి జబ్బులకు సైతం మందులు ఉన్నాయన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, ఆయుర్వేద సిబ్బంది శ్రీహరి, తదితరులు ఉన్నారు.

## తెలుగువారి ఆత్మ గౌరవం ఎన్టీఆర్



కోవూరు, అక్టోబర్3 ప్రభాతవార్త : తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్శిటీకి మార్చివేయడం ఈ ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చి వేయడాన్ని నిరసిస్తూ కోవూరు నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా 40 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకుని సమాజమే దేవాలయం, పేదలే దేవుళ్లు అనే నినాదంతో ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయగా నిలిచిపోయాయన్నారు. అటువంటి మహనీయునిపేరు మార్చి వేయడం ఈ తుగ్లక్ పరిపాలనకే చెల్లిందన్నారు. యూనివర్శిటీకి వైఎస్సార్ పేరు పెట్టమని ఎవరైనా అడిగారా అని ప్రశ్నించారు. ఇటీవల చిలకలూరు పేలో ఉన్న మార్కెట్ యార్డ్‌కు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ పేరు ఉంటే దానిని కూడా తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. అవసరమైతే అంబేద్కర్ మహాత్మా గాంధీ పేర్లు కూడా ఈ ప్రభుత్వం మార్చివేసినా ఆశ్చర్యపోవల్సి అవసరం లేదన్నారు. తప్పుడు ఆలోచనలతో, తప్పుడు నిర్ణయాలతో ఈ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అదోగతి పాలు చేసిందన్నారు. ఎవరూ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి ఉండరని, ఆ విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజానీకం ఈ పరిపాలనపై విసిరి వేజారి ఉన్నారన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం ఏయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణచైతన్య, శ్రీనివాసులు, సత్యంరెడ్డి, మాతూరు శ్రీనిఆసులురెడ్డి, చంద్రశేఖర్, ఇమామ్ బాషా, కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, అమరేంద్రరెడ్డి, వీరేంద్ర, బాల రవి, శ్రీనివాసులు, బెల్లంకొండ విజయ్‌కుమార్, నాటకరాణి వెంకట్, శ్యామ్, చౌదరి, సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహిళల సాధికారితకు రామిశెట్టి వెంకట సుబ్బారావు ట్రస్ట్ చేయూత



**బిట్రగుంట, అక్టోబరు 3 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళల సాధికారిత కోసం వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించే కార్యక్రమాన్ని విస్తృతపర్చనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ట్రస్ట్ కార్యాచరణ కార్యక్రమాలపై సోమవారం ఆయన 'ప్రభాతవార్త'కు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే అల్లూరు మండలంలో బ్యూటీషియన్ కోర్సు ,టైలరింగ్‌పై 60 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇటీవల పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు టైలరింగ్ నేర్పించేందుకు మహిళా టీచర్‌ను కూడా నియమించామన్నారు. త్వరలో కావలి రూరల్, దగదర్తి మండలాలలో కూడా ఆర్థికంగా వెనుకబడిన గ్రామాల్లోని మహిళలకు స్వయం ఉపాధి కింద కుట్టు శిక్షణ నేర్పించడం, ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ, ట్రస్ట్ ద్వారా బ్యాంకుల నుంచే రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పుట్టిన ఊరు, కన్న తల్లిని మరవకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గంలో ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సాయి మందిరంలో దుర్గాదేవి అలంకారం



**బిట్రగుంట, అక్టోబరు 3 ప్రభాతవార్త** బోగోలు రాజా వీధి లోని స్వర్గీయ అమరా బొచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శరన్నవరాత్రిలో భాగంగా సోమవారం దుర్గాష్టమిని పురస్కరించుకొని అమ్మవారికి దుర్గాదేవి అలం కరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులకు అమ్మవారి కుంకుమ, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## తుమ్మలపెంట రోడ్డు బురద నీటిలో టిడిపి నేతల బైఠాయింపు



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు బురద నీటిలో టిడిపి నేతలు బైఠాయించి సోమవారం వినూత్న ప్రదర్శన నిర్వహించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు బురద నీటిలో పొర్లాడుతూ పాలకుల, అధికారుల నిర్లక్ష్యాన్ని, అసమర్థతను ఎత్తిచూపుతూ చేసిన ప్రదర్శన కావలిని ఎంతగానో ఆకట్టుకుంది. టిడిపి నేతల నిరసనల దృశ్యాలు కావలిలో తీవ్ర చర్చనీయాంశమైంది. తుమ్మలపెంట రోడ్డు నరకానికి దారి అంటూ తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బురద నీటిలో కూర్చొని నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. అధికారులు, పాలకులపై చేసిన విమర్శలు ఆ ప్రాంతంలో దద్దరిల్లాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు నరకానికి దారిగా తలపిస్తోందన్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ రోడ్డును బాగు చేసి ప్రజల్ని ,మత్స్యకారుల్ని, వాహనచోదకుల్ని రక్షించాలంటూ ఆర్‌అండ్‌బి అధికారుల్ని కోరడం జరిగిందన్నారు. సెప్టెంబరు నెలాఖరు లోగా గడువు ఇవ్వాలని అధికారులు కోరడంతో నిరీక్షించడం జరిగిందన్నారు. అధికారులు చేతులెత్తేశారన్నారు. ప్రతి నిత్యం వేలాది మంది ప్రజలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నారన్నారు. తీర ప్రాంతాలకు రాకపోకలు సాగించే మత్స్యకారులకు ఈ రోడ్డు ప్రధానమైన రహదారి అని తెలిపారు. అంతే కాకుండా తుమ్మలపెంట పర్యాటక కేంద్రానికి వెళ్లే రోడ్డు కావడంతో త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు ఎన్‌డిబి నిధుల క్రింద మంజూరైందన్నారు. దీనికి తోడుగా మరో రెండు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ రోడ్డు అభివృద్ధికి ఎందుకు మోకాలొడ్డుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అభివృద్ధి చేయడం ఈ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చేతగాక తెలుగుదేశం పార్టీపై నిందలు వేస్తూ విమర్శలు గుప్పించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ఈ ఎమ్మెల్యేకు ఏ మాత్రం ధైర్యం వుంటే తుమ్మలపెంట రోడ్డులోనే అభివృద్ధిపై చర్చకు రావాలని మాలేపాటి సవాల్ విసిరారు. ప్రజల అభ్యున్నతి కోసం తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే జరగబోయే పరిణామాలకు అధికార పార్టీ నేతలు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.ఇకనైనా ఈ రోడ్డు అభివృద్ధి చేయాలని బురద నీటిలో పొర్లు దండాలు పెట్టడం చర్చనీయాంశమైంది. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి వాసు, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళలు, మత్స్యకారులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## కామాక్షితాయిసేవలో తహసిల్దారు కుటుంబసభ్యులు



**బుచ్చి అక్టోబర్ 3 ప్రభాతవార్త** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయిని తహసిల్దారు ప్రమీలా కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మెన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు గుమ్మ రఘురామయ్య, ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి శేషవస్త్రంతో సత్కరించి వారికి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## బృందావనంలో కనులవిందుగా సూర్యప్రభ వాహనోత్సవం



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం సూర్యప్రభ వాహనం కనులవిందుగా సాగింది. ప్రత్యేక పూల అలంకారాలతో ఈ సూర్యప్రభ వాహనాన్ని కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి ప్రారంభించారు. బృందావనం కాలనీ బాధ్యులు రాజా రమణయ్య, గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), బొగ్గవరపు సత్య, అమరా నాగేశ్వరరావు, బచ్చు ఏడుకొండలు తదితరులు పాల్గొని భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## వైభవంగా సామూహిక లక్ష కుంకుమార్చన



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సోమవారం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో మహిళలతో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆల్తూరు కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఆకట్టుకున్న అరటిపండ్ల అలంకారం



**కోవూరు,అక్టోబర్3 ప్రభాతవార్త** : కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న నాగవరపమ్మ దేవస్థానంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మూడు టన్నుల అరటిపళ్లు, రెండు టన్నుల పూలతో ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకారం చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ నిర్వాహక కమిటీ అత్తిపల్లి శివారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని అందరినీ ఆకట్టుకునే రీతిలో ఏర్పాట్లు చేపట్టడం భక్తుల నుంచి హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి.

## మహిషాసురమర్ధిని ఆలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి



**కోవూరు అక్టోబరు 3 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వేఫీడర్సు రోడ్డులో వెలసియున్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం ఆలయంలో ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేక పూజను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా డీ.వెంకటసుబ్బయ్య లక్ష్మీకాంతమ్మ దంపతులు వ్యవహరించారు. మహిషాసురమర్ధిని ఆలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా పేటేటి సుధాకర్–వెంకటనాగరాజమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా మ హిళలు లలితసహస్రనామపారాయణాన్ని భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆలయ కార్యదర్శి ఎస్.రమేష్‌బాబు గుర్రం నవీన్‌కుమార్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అనిల్ , ఎం.రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## శ్రీ చండీదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు అక్టోబరు 3 ప్రభాతవార్త** కోవూరులోని పాటూరురోడ్డులో వెలసియున్న రాజరాజేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం అమ్మవారు శ్రీచండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీసుక్త, పురసుక్త విధాన పూజ, లలిత సహస్ర నామా పూజల్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో రుత్వికులు రుత్విక్‌స్వామి, సుబ్బ య్యస్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దేగపూడి వెంకురెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## దుర్గాదేవి అలంకారంలో నాగవరప్పమ్మ



**కోవూరు అక్టోబరు 3 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ నాగవరప్పమ్మ ఆలయంలో సోమవారం ప్రా త:కాలమునే సాంప్రదాయబద్దంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ ం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో, పూలతో అత్యంత వైభవంగా అలంకరించారు. శుక్రవారం అమ్మవారు దుర్గాదేవి అలంకా రంలో భక్తులకు దర్శని మిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శాంతి నగర్ గ్రామస్తులు వ్యవహరించారు. ఆలయ నిర్వాహణ కమిటీ అత్తిపల్లి శివారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్‌లు ఉన్నారు.

## మహాలక్ష్మి దేవి అలంకారంలో రామలింగ చాముండేశ్వరి



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసియున్న రామలింగ చాముం డేశ్వరి మహదేవి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రాత:కాలమునే గణపతిపూజ ఆలయ అర్చకులు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో చేపట్టారు. అమ్మవారికి పంచామృతాభిషేకం,లలిత సహస్ర నామ పూజ, మంత్రపుష్పం, ఆలయ అర్చకులుఆధ్వర్యంలో సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఈ సందర్భంగా పూలంగిసేవ, పల్లకీసేవ కార్యక్రమాల్ని కన్నులపండుగగా చేపట్టారు. సోమవారం అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్నివిద్యుద్దీపాలతో అత్యంత వైభవంగాఅలంక రించారు. దేవాంగా సంక్షేమసంఘానికి చెందిన నేతలు దేవాంగ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాగౌరీగామానసాదేవి



**వరికుంటపాడు, అక్టోబర్3, ప్రభాతవార్త:** దశరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తూర్పురొంపిదొడ్ల గ్రామంలో వెల సివున్న శ్రీమానసాదేవి అమ్మవారు మహాగౌరిఅలంకారంలో వరికుంటపాడులో వెలసియున్న నాగారపొమ్మ అమ్మవారు దుర్గాదేవి అలం కారంలో ఎనిమిదవరోజు భక్తులకుదర్శ నమి చ్చి ప్రత్యేకపూజలందుకున్నారు. ఉదయంనుంచి ప్రత్యేక అభిషేకాలు గణపతిపూజి ప్రత్యేక హోమాలు నిర్వహించి భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన అనేకరకాల నైవేద్యాలు సమర్పించి కాయా కర్పూరంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలను ప్రత్యేక పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దారు.

## కావలి శివాలయంలో దుర్గాదేవి అలంకారం



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ మల్లేశ్వరస్వామి (కావలిశివాలయం) ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం దుర్గాదేవి అలంకారాన్ని ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ (శశి) చేశారు. భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు విశేషపూజ, కార్యక్రమాలు జరిగాయి. రాత్రి దేవీ ఆలయఉత్సవం జరిగింది. కాకుమాను ఆంజనే యదీక్షితులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వేడుకలు జరిగాయి.

## ఉన్నత లక్ష్యంతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి



**నెల్లూరుటౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో భవిష్యత్తును తీర్చిదిద్దుకుని మంచి పౌరులుగా ఎదగాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు రీజియన్ హెడ్ కె.జోగారావు అన్నారు. నెల్లూరు నగరంలోని వాత్సల్య శరనాలయంకు వెట్ గ్రైండర్, ఐరన్ గ్యాస్‌స్టౌవ్,ను బహుకరిం చా రు. ఈ సంధర్భంగా బ్యాంక్ ఆద్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. వైద్యులు తరుణ్, మాదాల సొసైటీ హస్పిటల్ వైద్యులు ప్రసన్నకుమార్‌లు వైద్యపరీక్షలు నిర్వహించి చిన్నారులకు మందులు అంద జేశారు. ఈ సంధర్భంగా విద్యార్థుల చేత విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. డామీన్ పౌండేషన్ లెప్రసీ, టిపి హస్పిటల్‌ల్ వారికి ఈసంధర్భంగా రిఫ్రిజిరేటర్‌ను బహుకరించినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్లు అంకయ్య, శ్రీనివాసరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గోన్నారు.

## దేశభక్తి క్రమశిక్షణ వ్యక్తి నిర్మాణం ఆర్‌ఎస్‌ఎస్ ఆశయం

**తోటపల్లి గూడూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త** వ్యక్తి నిర్మాణం సమాజహితమే ఆశయంగా ఆర్‌ఎస్‌ఎస్ పనిచేసు ్తందని శిక్షణ సమారోప్ ముగింపు సమావేశంలో ప్రధాన వక్త ఎస్.సుభాష్ తెలిపారు. ఇందుకూరుపేట ఖండ్ పరిధిలో పూదూరులోని సింహపురి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రాథమిక శిక్షవర్గ శిక్షణలు నిర్వహించారు. 191మంది స్వయం సేవకులు తోటపల్లిగూ దూరు, ఇందుకూరుపేట, ము త్తుకూరు, విడవ లూరు, అల్లూరుకు చెందిన వారు సోమవారం వర్గ కార్యహ్ పొన్నపూడి శ్రీనయ్య ఆధ్వర్యంలో జిల్లా కార్య వహ్ సుభాష్ సందేశం అందజేశారు. ఈసంధరంగా ఆయన మాట్లాడుతూ గత 97 సంవత్సరాలుగా ఆర్‌ఎ స్‌ఎస్ దేశభక్తి క్రమశిక్షణ వ్యక్తి నిర్మాణం ఆశయాలుగా సమాజసేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలి పారు. సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డి.శివకుమార్ ముఖ్యఅతిధిగా పాల్గోన్న కార్యక్రమంలో గ్రా మీణ వికాస్ ప్రముఖులు సన్నారెడ్డి రామ్మెహన్ శారీర ప్రముఖ్ ఈగ లక్ష్మయ్య, ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యు లు, శిక్షకులు పాల్గోన్నారు.

## లోక్‌సభ స్పీకర్‌కు ఘనంగా వీడ్కోలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 3 ప్రభాతవార్త** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పోలీస్‌పరేడ్‌గ్రౌండ్స్ లో జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం జిల్లాలోని వెంకటాచలం మండలం అక్షరవిద్యాలయం, స్వర్ణభారతి ట్రస్ట్‌లలో నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్ లో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ సాయంత్రం 4.45 గంటలకు హెలీకాప్టర్‌లో చెన్నై వెళ్లారు. పోలీస్‌పరేడ్‌గ్రౌండ్స్ లో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు మునిసిపల్ కమీషనర్ హరిత, నెల్లూరు, ప్రకాశం ఎంపీలయిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కావలి ఆర్‌డిఓ శీనానాయక్‌లు లోక్‌సభ స్పీకర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## గాయకుల గానామృతంతో 12 గంటలు సంగీతోత్సవం



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** గాయని గాయకుల పాటలతో 12 గంటల పాటు సాగిన సంగీతోత్సవం కావలిని ఎంతగానో ఆకట్టుకుంది. బాలసుబ్రమణ్యం ఆర్ట్ అండ్ మ్యూజిక్ అకాడమి సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ (బామా) ఆధ్వర్యంలో కావలి ఎస్‌బిఐ పక్కన వున్న క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణమండపంలో 12 గంటల పాటు సంగీతోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఘంటసాల పాటల అవధాని డాక్టర్ సయ్యద్ రహంతుల్లా (విశాఖపట్నం), ఆత్మీయ అతిథిగా సినీ గాయకుడు చంద్రతేజ (హైదరాబాద్)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బామా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ అధికారి లేబాకుల సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కావలి ప్రజలకు కొత్తదనాన్ని చూపించేందుకు బామా గత కొన్నేళ్లుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ప్రజల, దాతల ఆదరణ పొందిందన్నారు. కావలి పట్టణంలోని గాయని గాయకులు పాడేందుకు అవకాశం కల్పించాలన్న సంకల్పంతో బామా 12గంటల పాటు సంగీతోత్సవాన్ని నిర్వహించడం ప్రత్యేకతను చాటిచెప్పినట్లయిందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, కావలి ప్రముఖ వస్త్ర వ్యాపారి, దానగుణ శీలి స్వర్గీయ గోనుగుంట వెంకట్రామయ్య, ఘంటసాల మాస్టర్‌లను స్మరించుకుంటూ 12 గంటల పాటు సంగీతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం 10నుంచి రాత్రి 10గంటల వరకు గాయని గాయకులు మధురమైన పాటలు పాడి అందర్ని అలరింపజేశారు. బామా ఇప్పటి వరకు నిర్వహించిన వినూత్న, ప్రత్యేకమైన కార్యక్రమాల్ని లేబాకుల గుర్తు చేశారు. డాక్టర్ గోనుగుంట వివేకానంద, విజయలక్ష్మి, తంగుటూరి శివప్రసాద్, తంగుటూరి శ్యామల ఆర్థిక సహాయంతో ఈ సంగీతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బామా సభ్యులు చెన్నా వెంకట్రామయ్య, కొత్తూరు వెంకట కృష్ణమోహన్, చిన్ని నా గేశ్వరరావు, కృష్ణారెడ్డి, మహేష్, తటవర్తి సుబ్బారావు తదితరులు పాల్గొని గాయని గాయకులకు, సంగీతాభిమానులకు సౌకర్యాలు కల్పించారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక అలంకారం



**కావలి, అక్టోబరు 3 ప్రభాతవార్త** కావలి కన్యకా పరమేశ్వరి వారి వీధిలో వేంచేసి వున్న వాసవీ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల్ని పురస్కరించుకొని సోమవారం అమ్మవారికి ప్రత్యేక అలంకారాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఆలయ పూజారి సుబ్బుస్వామి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దుర్గాదేవిగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



**రాపూరు అక్టోబర్ 2 ప్రభాతవార్త** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాపూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి సన్నిది లోసోమవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి సాయింత్రం దేవి ఖడ్గమాల, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## దుర్గాదేవి అలంకారంలో కామాక్షితాయి



**సంగం అక్టోబర్ 3 ప్రభాతవార్త** మండలంకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షితాయి సమేత సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించొని తరించారు. ఆలయ అర్చకులు, ఉభయకర్తలుభక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.